
# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 15 జూన్, 2025 | పేజీలు :06


## పేదల సొంత ఇంటి కల సాకారం



మెయిన్‌లో...

# అవినీతి ఆరోపణలున్న సిడిపిఒకు డిప్యూటేషనా?

## లోకల్ బాడీ కలెక్టర్ విచారణ బుట్టదాఖలేనా?

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి:** నిర్మల్ జిల్లాలో ఖానాపూర్ సీడీపీఓపై గత ఏడాది కాలంగా తీవ్ర అవినీతి ఆరోపణలు,అంగన్‌వాడీ టీచర్లను వేధిస్తున్నారనే ఫిర్యాదులు వెల్లువెత్తాయి.ఈ ఫిర్యాదుల ఆధారంగా జిల్లా అధికారులు ఒక విచారణ కమిటీని నియమించారు.స్థానిక లోకల్ బాడీ కలెక్టర్ ఫైసల్ అహ్మద్ స్వయంగా ఈ విచారణ చేపట్టి,పూర్తిస్థాయి నివేదికను ఐసీడీఎస్ కమిషనర్‌కు పంపినట్లు గతంలో తెలిపారు.నివేదిక ఆధారం అధాకారిపై చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ,రోజులు గడుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదు.అయితే,విమర్శలు,అనుమానాలకు తావిస్తూ,సదరు సీడీపీఓను ఖానాపూర్ నుండి నిర్మల్‌కు డిప్యుటేషన్ పై పంపడం వెనుక ఉన్న మర్మంపై సర్వత్రా చర్చ జరుగుతోంది.ప్రతి అంగన్వాడీ సెంటర్ నుండి వెయ్యి రూపాలు వసూలు చేయాలని ఆదేశించిన ఈ అధికారిపై చర్యలు తీసుకోకుండా ఇతర జిల్లాలకు బదిలీ చేయకుండా,కేవలం 30 కిలోమీటర్ల కార్యాలయానికే డిప్యుటేషన్‌పై తీసుకురావడం అనేక ప్రశ్నలకు దారితీస్తోంది.

**అధికారులపై అనుమానాలు,రాజకీయ ఒత్తిడినా?**

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారికి డిప్యుటేషన్ ఇవ్వడం వెనుక జిల్లా అధికారులకు ఏమైనా కొమ్ముకాయడం ఉందా,లేదా ఏదైనా రాజకీయ నాయకుల ఒత్తిడితో ఇలా చేస్తున్నారా అనే విమర్శలు లేకపోలేదు.ఈ పరిణామం జిల్లా అధికారుల విశ్వసనీయతపై అనుమానాలను రేకెత్తిస్తోంది.

**జర్నలిస్టులు, ప్రజా సంఘాల ఫిర్యాదులు బుట్టదాఖలేనా..?** ఈ వ్యవహారంపై వాస్తవాలు రాసిన జర్నలిస్టులపై సదరు సీడీపీఓ అసత్య ఆరోపణలు చేయడంతో,జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసింది.అలాగే వివిధ ప్రజా సంఘాలు,అంగన్‌వాడీ యూనియన్లు కూడా కలెక్టర్‌కు అనేకసార్లు ఫిర్యాదు చేశాయి.అఅయానప్పటికీ కనీసం సీడీపీఓను మందలించడంగానీ,ఆమెపై చర్యలు చేపట్టడంగానీ జరగలేదు.దీంతో,అవినీతి సొమ్ములో జిల్లా అధికారులకు కూడా వాటా అందుతోందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.విచారణ కేవలం ప్రచారానికే పరిమితమైందా,లోకల్ బాడీ జిల్లా కలెక్టర్ విచారణ నివేదిక బుట్టదాఖలైందా అని ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.జిల్లాలో అవినీతి అధికారులను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు కూడా లేకపోలేదు.

## చేగువేరా స్ఫూర్తితో సమస్యలపై ఉద్యమం



మెయిన్‌లో...

# అభివృద్ధిలో ధర్మపురిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా



మంత్రి లక్ష్మణ్ కుమార్

**ప్రజాపక్షం/ధర్మపురి:** ధర్మపురి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ అధికారులు సత్వరమే పూర్తి చేయించి ధర్మపురి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో శనివారం నియోజకవర్గ అభివృద్ధిపై కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి సాగు, తాగునీరు, విద్యా, వైద్యం, రోడ్లు భవనాల శాఖ, సివిల్ సప్లై, వ్యవసాయం, సంక్షేమ హాస్టళ్ల పనితీరు, విద్యుత్ తో పాటు వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలో 95 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తారని అటు సాగునీరు, ఇటు తాగునీటికి ఇబ్బందులు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యతను

తరువాయి 3లో

# బడి బస్ భద్రమే...!

## ఆర్టీవో సారు.. ప్రతి పాఠశాల బస్ తనిఖీ...

### కాలం చెల్లిన బస్‌లు రోడ్లపై తిరుగుతే...
### పాఠశాల యాజమాన్యం పై కఠిన చర్యలు

**ప్రజాపక్షం/మెట్‌పల్లి:** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలు జూన్ 12 న ప్రునః ప్రారంభం కావడంతో పాఠశాల యాజమాన్యాలు హడావుడిగా బస్సులను సిద్ధం చేస్తున్నారు, ఈ పాఠశాల బస్సుల, ఫిట్ నెస్ పై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీ, ప్రతి సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల బస్సుల ప్రమదాల సంఖ్య పెరుగుతూనే వస్తుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పెద్దలు అన్ని జిల్లాల రావాణాశాఖ అధికారులను, పాఠశాల బస్సుల భధ్రత పై అప్రమత్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ చివరి నాటికే, 33 జిల్లాలలో పాఠశాల బస్సుల భద్రత పూర్తి చేయాలని రవాణా శాఖ ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆయా పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు వినియోగిస్తున్న బస్సులను, తప్పనిసరిగా రవాణా శాఖ అధికారులతో ఫిట్ నెస్ సర్టిఫికెట్ ను పోందవలసి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ నిబందనల ప్రకారం 15 సంవత్సరాలు నిండిన బస్సులు పాఠశాలలకు వినియోగించరాదని పూర్తిస్థాయిలో నిషేధించాలని కేంద్ర ప్రభత్వం, ఆయా రాష్ట్ర ప్రభుత్వలకు ఆదేశాలు జారీ చేశారు.

**డ్రైవర్ కు ఉందవలసిన అర్హతలు ఇవి....!**

పిల్లలను ఇంటి నుండి పాఠశాలకు, పాఠశాలనుండి ఇంటి చేరేవరకు బాధ్యత డ్రైవర్ తో పాటు అటెండర్ జాగ్రత్తగా పిల్లలను చూసుకోవాల్సిన అవసరం ఉంది. పాఠశాలల బస్సు 40 నుండి 60 కిలో మీటర్ల

తరువాయి 3లో



# ఒక లక్ష యాభై వేల రూపాయల ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/మల్లాపూర్ : ఇటీవలే గొర్రెపల్లి గ్రామానికి చెందిన మాదం నాగరాజు విద్యుత్ షాక్ కు గురై మరణించగా మండల అఖిల భారత యాదవ మహాసభ్యులు దాతల సహకారంతో ఒక లక్ష యాభై వేల రూపాయల నగదును ఆర్థిక సాయంగా బాధిత కుటుంబానికి శనివారం అందజేశారు. కాగా అందజేసిన ఆర్థికసాయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా ఇండియన్ పోస్ట్ ఆఫీస్ లో కూతుర్లపై జమ చేయడం డిపాజిట్ చేయనున్నట్లు తెలిపారు. మరణించిన నాగరాజు కుటుంబానికి అండగా ఉండి అన్ని విధాలా ఆదుకుంటామని కూతుర్ల విద్యభ్యాసానికి తగిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధన రేకుల సంతోష్ యాదవ్, మండల శాఖ అధ్యక్షుడు సంఘ గంగా రాజం, సభ్యులు అంజయ్య ప్రవీణ్, నరసయ్య, రాజేందర్, మల్లేష్, రాజం, ప్రసాద్, రాజన్న తదితరులున్నారు.

## వృద్ధురాలి వద్ద బంగారం, నగదు అపహరణ

ప్రజాపక్షం/గంగాధర: వృద్ధురాలు వద్దకు గుర్తు తెలియని వ్యక్తి మాయమాటలు చెప్పి ఒంటి మీద ఉన్న బంగారు నగలు, నగదు తీసుకుని పారిపోయిన సంఘటన గంగాధరలో చోటు చేసుకుంది. వేములవాడ మండలం నమిలిగుండపల్లి గ్రామానికి చెందిన గోలి వజ్రమ్మ(80) అనే వృద్ధురాలు తన కూతురు ఇంటికి వెళ్లి తిరిగి తన స్వగ్రామానికి వెళ్తుండగా గంగాధర బస్టాండులో దిగింది. ఆరోగ్యం బాగా లేదని గంగాధర ఆసుపత్రికి నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తి ఆమె వద్దకు వచ్చి తాను గ్రామ కొత్త పంచాయతీ కార్యదర్శి అని, పెన్షన్ ఇప్పిస్తానంటూ నమ్మబలికాడు, ఆమె మెడలో ఉన్న తులం బంగారు గొలుసు, చెవులకు ఉన్న 12 గురియాల బంగారు నగలు, రూ.1000 నగదును తీసుకుని పారిపోయాడు. ఈ మేరకు ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్ఐ బి.వంశీకృష్ణ తెలిపారు.

## రహ్మాత్ హుస్సేన్‌కు శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్

ప్రజాపక్షం/కరీంనగర్: పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రహ్మాత్ హుస్సేన్‌కు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా ఉన్న రహ్మాత్ హుస్సేన్‌కు పిసిసిలో చోటు దక్కడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నానని, భవిష్యత్తులో ఇంకా పార్టీ కోసం పనిచేసిన వారందరికీ పదవులు రావాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎండి తాజ్, శ్రావణ్ నాయక్, మిరాజ్, సుదర్శన్, కీర్తి కుమార్, అమీర్, ఇమ్రాన్, సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బిజెపి నాయకుల పరామర్శ''

ప్రజాపక్షం/మల్లాపూర్ : మండలంలోని రాఘవపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాల సభ్యులను బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు, మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డిలు శనివారం పరామర్శించారు. ఇటీవల ట్రాక్టర్ బోల్తా పడి మరణించిన చెదలు ప్రవీణ్ కుటుంబ సభ్యులను, క్యాన్సర్ వ్యాధితో మరణించిన బోయిని రాజమల్లు కుటుంబీకులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేశెట్టి భూమేష్, మండల ప్రధాన కార్యదర్శి కిరణ్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సూది దేవేందర్, నాయకులు రాజశేఖర్, శేషు, తదితరులు ఉన్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గంలోక్ అదాలత్ లతో సమ న్యాయం




ప్రజాపక్షం /సుల్తానాబాద్: రాజీ మార్గమే రాజమార్గం అని, లోక్ అదాలత్ లతో ఇరువర్గాలకు సమ న్యాయం అందుతుందని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకుని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మున్సిఫ్ కోర్టు అవరణలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని,రాజీ మార్గంతో కేసులు పరిష్కరించుకోవచ్చునీ, తద్వారా ఇరువర్గాలకు సమ న్యాయం అందుతుందని అన్నారు. క్షణికావేశంలో చేసిన నేరాల వల్ల భవిష్యత్తు కోల్పోతారని, వ్యయ ప్రయాసలకు గురికాకుండా ఉండేందుకు లోక్ అదాలత్ లలో కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్, కుటుంబ తగాదాలు, సివిల్ కేసులకు సంబంధించిన 467 కేసులు పరిష్కరించినట్లు కోర్టు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి భోయిని భూమయ్య, ఏజీపి దూడం ఆంజనేయులు, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు,చీకటి సంతోష్ కుమార్,న్యాయవాదులు పబ్బతి లక్ష్మీకాంత రెడ్డి, ఆవుల లక్ష్మి రాజం, వొద్నాల రవీందర్, ఆవునూరి సత్యనారాయణ, జోగుల రమేష్ లతో పాటు పలువురు న్యాయవాదులు,పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలి..



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్: రాష్ట్రంలో బస్ పాస్ ఛార్జీలు పెంచడం సరికాదని,పెంచిన చార్జీలను వెంటనే తగ్గించాలని జిల్లా ఎస్ఎఫ్ఐ కన్వీనర్ దిగంబర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మారుమూల ప్రాంతాల నుండి చదువుకోడానికి విద్యార్థులు మండలాలకు అలాగే జిల్లా కేంద్రానికి వస్తుంటారు.ఇప్పటికే విద్యార్థులు బస్ పాస్ ఛార్జీలు కట్టలేక తల్లిదండ్రుల పై ఒత్తిడి తెస్తున్నారు.ఆయన ఈ ప్రభుత్వం ఆర్టీసీ బస్ పాస్ చార్జీలను 20 శాతం పెంచడం సరికాదు అలాగే విద్యార్థుల పై ఒత్తిడి తీసుకురావడమే కాక విద్యార్థుల తల్లిదండ్రులు చెమటచిందించనిదే పూట గడవక ఇబ్బంది పడుతూ విద్యార్థుల భవిష్యత్తు చదువు ఆ విద్య అందుకోవడానికి విద్యార్థులని,విద్యార్థుల తల్లిదండ్రులు చెమటోడ్చి పని చేస్తూ విద్యార్థులను చదువుల కోసం మండలాలలకి జిల్లా కేంద్రంలోకి పంపడం జరుగుతుంది.ఇట్లాంటి పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బస్ పాస్ చార్జీలను తగ్గించాలని ఎస్.ఎఫ్.ఐ నిర్మల్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది.లేని యడల పెద్ద ఎత్తున్న జిల్లాలో బస్సు నడవకుండా ఉద్యమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ జగన్ సభ్యుడు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా జూపల్లి తిరుమల్ రావు



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా లయన్ డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లయన్స్ క్లబ్ 24వ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్స్టాలేషన్ ఆఫీసర్ గా పూర్వ జిల్లా గవర్నర్ లయన్ రేకులపల్లి విజయ వ్యవహరించి, అధ్యక్షులుగా డాక్టర్ జూపల్లి తిరుమలరావు, ప్రధాన కార్యదర్శిగా ఎరబెల్లి సుధీర్ రావు, కోశాధికారిగా తమ్మనవేని సతీష్, ఉపాధ్యక్షులుగా పూసాల సాంబమూర్తి ఇతర కార్యవర్గ సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన 320G జిల్లా గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేశారని, ఎంతోమంది పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక సహాయం, చూపు లేని వారికోసం ఉచిత కంటి చికిత్స శిబిరాలు ఏర్పాటు చేసి ఎంతోమంది అందులకు ఉచితంగా ఆపరేషన్ చేయించారని కొనియాడారు. అలాగే నూతనంగా ఎన్నికైన కార్యవర్గం మరిన్ని ఉత్తమ సేవా కార్యక్రమాలు చేసి క్లబ్బును ఉన్నతంగా నిలపాలని కోరారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు జూపల్లి తిరుమలరావు మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ, నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ, సభ్యులందరి సమన్వయంతో రానున్న కాలంలో సుల్తానాబాద్ క్లబ్బును జిల్లాలో ఉత్తమ క్లబ్బుగా తీర్చిదిద్దుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా 320 జి జిల్లా గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వరరావు, పూర్వ జిల్లా గవర్నర్ రేకులపల్లి విజయ, జి.ఎం.టి(డీ) బంక రామస్వామి, జి.ఈ.టి(డి) మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, పూసాల రామకృష్ణ, కోడూరి వెంకటేశం, పల్ల అనిల్ కుమార్, నాగమల్ల ప్రశాంత్, పల్ల శరత్, చకిలం వెంకటేశ్వర్లు, ఏనుగు నరేందర్ రెడ్డి, ఆడెపు సదానందం, దావల్ల నరేందర్, తాటిపల్లి రాజు, దాసరి ప్రసాద్, నోముల వేణుగోపాల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జార్జ్‌లో రక్తదాన శిబిరం




ప్రజాపక్షం/కొత్తపల్లి: కరీంనగర్‌లోని సెయింట్‌జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల సిబిఎస్ఈలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఎంజిఆర్ బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యాసంస్థల నుంచి దాదాపుగా 31 మంది అధ్యాపక బృందం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ రక్తదానం అనేది శరీరానికి మంచిదని, రక్తదానం చేయడం వల్ల ఎన్నో లాభాలు ఉంటాయని చెప్పారు. ఏ మాత్రం నష్టాలుండవని పేర్కొన్నారు. రక్తదానానికి ముందుకు వచ్చిన అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు.

## బహుమతి ప్రదానం అందజేత

ప్రజాపక్షం/జగిత్యాలటౌన్: రాష్ట్రీయ ఆవిష్కర్ అభియాన్‌లో భాగంగా జగిత్యాల జిల్లా స్థాయి గణితం మరియు సైన్స్ క్విజ్ పోటీలో రెండవ బహుమతి గెలుచుకున్న ఎంపీపీఎస్ బుగ్గారం ప్రాథమిక పాఠశాల విద్యార్థిని ముద్దం వెంకటేష్ కూతురు ముద్దం మహాశ్రీకి డీఈవో చేతులమీదుగా బహుమతి ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మహాశ్రీని అభినందించారు.

## రిపోర్టర్ చొరవతో తప్పిపోయిన బాలుడు అప్పగింత

ప్రజాపక్షం/మల్యాల : జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి వచ్చిన దుబ్బాకకు చెందిన కుటుంబం వాహన పూజ వద్ద బాలుడిని (3)కింద దింపి మాట్లాడుతుండగా తప్పిపోయాడు. కూల్ డ్రింక్ షాప్ ఎదుట రోదిస్తూ కనపడిన బాలుడిని భక్తులు ఎవరు పట్టించుకోకపోవడంతో వార్త కవరేజ్ కి వెళ్ళిన రిపోర్టర్ నగేష్ బాలుడిని పోలీస్ చెక్పోస్ట్ వద్దకు తీసుకువెళ్లి మైక్ లో అనౌన్స్మెంట్ చేయించి బాలుడి తల్లిదండ్రులకు అప్పజెప్పాడు. ఆ బాలుడు తల్లిదండ్రులు రిపోర్టర్ నగేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## సార్వత్రిక సమ్మె-బుక్ లెట్స్ విడుదల..

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్: నిర్మల్ పట్టణంలోని టి.ఎన్.జీ.వో భవనంలో సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశానికి అధ్యక్షతన పి.గంగామణి ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు హాజరై మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు కార్మిక ఆస్తిత్వానికి అత్యంత ప్రమాదకరమని,కార్మిక చట్టాల పరిరక్షణ కై జులై 9న 11 కేంద్ర కార్మిక సంఘాలు,ఉద్యోగ సంఘాలు,స్వతంత్ర ఫెడరేషన్ లు ఇచ్చిన పిలుపు మేరకు దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె జరుగుతుందని వంగూరు.రాములు పిలుపునిచ్చారు.దేశాన్ని 200 సంవత్సరాలు పాలన చేసిన బ్రిటిష్ కాలంలోనే జాతీయోద్యమంలో భాగంగా కార్మిక హక్కులకై పోరాటాలు జరిగాయన్నారు.ఈ పోరాటాలు జరిగాయన్నారు.ఈ పోరాటాల ఫలితంగానే 1926 లో ట్రేడ్ యూనియన్ యాక్ట్ మొట్టమొదటిసారి గా వచ్చిందన్నారు.అనేక మిలిటెంట్ పోరాటాల ఫలితంగా వచ్చిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చారని అన్నారు.ఈ లేబర్ కోడ్ ల ప్రకారం కార్మికులు రోజుకు 12 గంటలు పని చేయాలని,యజమానికి ఇష్టమైనన్ని రోజులు పని చేసుయించుకుని,తమ ఇష్టరాజ్యంగా ఉన్న ఫలంగా పనిలో నుండి తొలగించవచ్చని అన్నారు.యూనియన్ పెట్టుకునే హక్కు లేకుండా పోతుందని అన్నారు.ఈ నాలుగు లేబర్ కోడ్ లు కార్పొరేట్ శక్తులకు లాభాలను కార్మికుల ప్రయోజనాలు తాకట్టు పెట్టి,వారి ముఖ్యాలను పీల్చి పిప్పి చేయడానికై తప్ప మరికటి కాదని అన్నారు.జులై 9న జరిగే దేశవ్యాప్త కార్మిక ఉద్యోగ సమ్మెను విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్,అధ్యక్షులు పి.గంగామణి,జిల్లా ఉపాధ్యక్షులు జి.కిషన్,జిల్లా కమిటీ సభ్యులు శైలజ,చంద్రకళ,ఆశ వర్కర్ జిల్లా అధ్యక్షులు బి.సుజాత,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షరాలు నంద,అంగన్వాడీ యూనియన్ లావణ్య,భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# నేను రాను బిడ్డో సర్కారు దావాఖనకు..

**ప్రజాపక్షం/నేరడిగొండ:** నేరడిగొండ మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండలంలోని 32 గ్రామపంచాయతీ పరిధిలో 56 గ్రామాలకు అనుసంధానమై ఉన్న ఒకే ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలను కల్పించకపోవడం ఆసుపత్రిలోని సిబ్బంది వచ్చిన రోగులకు కనీస సౌకర్యాలు టెస్టులు అందించకుండా తమ విధులను తప్పించుకొని జీతం వస్తే చాలు అనే విధంగా రావడం చేస్తే మండలంలోని గిరిజన దళిత ఆదివాసి రోగులపై ఎంత శ్రద్ధ ఉందో ఇట్టే అర్థమవుతుందని గిరిజనా లంబాడాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్,శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు.ఆస్పత్రిలో డాక్టర్ విధులు నిర్వహించిన కావలసిన మందులు కావలసిన ల్యాబ్ కు సంబంధించిన టెస్టులు చేయకపోవడం చూస్తే ఆశ్చర్యంగా ఉందని రోగులపై ఎంత దురుసుగా ప్రవర్తిస్తున్నారో ఇట్టే అర్థమవుతుంది వచ్చిన రోగులను పట్టించుకోకుండా కిందిస్థాయి సిబ్బంది ఉండడం చూస్తే డాక్టర్ కి కూడా అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు.ఏది ఏమైనా గత వారం క్రితమే డిఎంహెచ్వో వచ్చి ఆసుపత్రిని విజిట్ చేసిన ఆసుపత్రి సిబ్బందిలో మార్పు రాకపోవడం ఎంతవరకు సమంజసమో పై అధికారులు ఆలోచించాలని విన్నవించారు.ఇదే విధంగా ఆస్పత్రులలో సమస్యలు ఉంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఏర్పడుతుందని అటువంటి ఆందోళన జరగకుండా ఉండాలంటే తక్షణమే వైద్య సదుపాయాలు దళిత గిరిజనుల ఆదివాసులందరికీ తక్షణమే అందించాలని లేనియెడల పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు జరుపుతామని హెచ్చరించారు.

## కిడ్నీ మార్పిడి చికిత్సకు సిఎం సహాయం

### రూ.2.50 లక్షల ఎల్ఒసి అందజేసిన ఎంఎల్ఎ హరీష్ బాబు

**ప్రజాపక్షం / కాగజ్‌నగర్:** కాగజ్‌నగర్ పట్టణంలోని సర్సిల్క్ వద్ద ఉన్న తన నివాసంలో శనివారం సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని అందించారు.

సిర్పూర్ మండలం లోనవెల్లి గ్రామానికి చెందిన దంద్రే రాందాస్ అనే లబ్ధిదారుడి కిడ్నీ మార్పిడి చికిత్స నిమిత్తం మంజూరైన రూ. 2.50 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఒసి) ను ఎంఎల్ఎ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ హరీష్ బాబు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలకు వైద్య సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రాందాస్ త్వరగా కోలుకొని ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు.ప్రజలు ఇలాంటి ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నప్పుడు ప్రభుత్వం అండగా ఉంటుందని, అవసరమైన వారు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 6వ వార్డులో రూ.5 లక్షల రోడ్డు పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్:** శ్రీరాంపూర్ ఏరియాలోని 6వ వార్డు పరిధిలో సాయిబాబా టెంపుల్ నుండి ఆర్కె 8 కాలనీకి వెళ్లే రోడ్డు పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. వార్డు మాజీ కౌన్సిలర్ పూదరి కుమార్ ఈ పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా పూదరి కుమార్ మాట్లాడుతూ, సుమారు 20 సంవత్సరాల క్రితం వేసిన ఈ రోడ్డు శిథిలావస్థకు చేరిందని తెలిపారు. ఈ విషయాన్ని మాజీ ఎంఎల్ఎ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి డిఎంఎఫ్‌టి (డిస్ట్రిక్ మినిరల్ ఫండ్స్ ట్రస్ట్) నిధుల నుండి రూ. 5 లక్షలు మంజూరు చేశారని వివరించారు.

వార్డు పెద్ద మనుషులతో కలిసి శనివారం రోడ్డు పనులను ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి విమల రమేష్, ఇరుకు నాగేంద్ర, గండు మల్లయ్య, మాజీ వార్డు సభ్యులు గడ్డం శంకర్, యూత్ నాయకులు మోలుగురి మహేష్, బొజ్జ ప్రణయ్, పంద్రాల వెంకటేష్, పూదరి కృష్ణ, స్థానికులు రామగిరి మల్లయ్య, రుద్రారపు ఎల్లయ్య, లక్ష్మి రెడ్డి, వేముల తిరుపతి, కొండపాక రాజయ్య, ఐతే రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి నూతన ఫిట్ కమిటీ సభ్యుల పరిచయ కార్యక్రమం



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ ఇంక్లైన్ లో ఏఐటియుసి నూతన పిట్ కమిటి సభ్యుల పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ పరిచయ కార్యక్రమం లో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై గని మేనేజర్ కు మరియు ఇతర అధికారులకు నూతన పిట్ కమిటి సభ్యుల ను పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి లో కార్మికుల సమస్యల పరిష్కారం లో మరియు సంస్థ పరిరక్షణ కోసం ఏఐటియుసి కృషి చేస్తుందని, గత ఎనిమిది దశాబ్దాలుగా ఎన్నో పోరాటాలు చేసి అనేక హక్కులు సాధించిన చరిత్ర ఏఐటియుసి ది అని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను, బ్రాంచి ఆఫీస్ బేరర్ సిర్ర మల్లికార్జున్, పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, నాయకులు ఏ.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తబితా ఆశ్రమంలో పిల్లలకు అన్నదానం పండ్లు స్వీట్ల పంపిణి



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం విజయల పెళ్లిరోజు సందర్భంగా రామగుండం తబితా ఆశ్రమంలో పిల్లలందరికి భోజనులు మరియు స్వీట్లు పండ్లు పంపిణి చేయడం జరిగిందని సామజిక కార్యకర్త మద్దెల దినేష్ పేర్కొన్నారు.అనంతరం అయిన మాట్లాడుతూ సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదనందం కమ్యూనిస్ట్ పార్టీలో సాధారణమైన కార్యకర్త నుండి జిల్లా కార్యదర్శిగా ఎదిగిన వ్యక్తి అని నిత్యం ప్రజా సమస్యల పోరాడుతు ముఖ్యంగా నిరుపేదలకు నిరంతరం అండగా నిలుస్తూ ముందుకు సాగుతున్నారని, ప్రజా సమస్యలపై ఏ విధంగా పోరాడుతారో అలాగే పేద ప్రజలకు అండగా ఉంటూ, నిరాశ్రయులకు అన్నర్థులకు, అనాధలకు చేయూతనిస్తూ తాండ్ర సదానందం విజయ దంపతులు ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అన్నారు.నిరుపేద మహిళల పెళ్లిల్లో అనేక రకాలుగా ఆర్థిక సహాయం అందించడంలో ముందు ఉంటారని వారి వివాహ వార్షికోత్సవ సందర్భంగా తబితా ఆశ్రమంలో జరుపుకోవడం సంతోషంగా ఉందని తాండ్ర దంపతులు తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో తబితా ఆశ్రమ నిర్వహకులు వీరేందర్ నాయక్, విమల తదితరులు పాల్గొన్నారు.

## 'సిర్పూర్ టి' పేరుకే ప్రథమం – అభివృద్ధిలో మాత్రం పాతాళం!

**ప్రజాపక్షం/ సిర్పూర్ టి:** తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి నియోజకవర్గంగా చరిత్ర పుటల్లోకెక్కిన సిర్పూర్ టి నేడు కేవలం పేరుకే అగ్రస్థానంలో నిలిచింది. అభివృద్ధి విషయానికి వస్తే మాత్రం అట్టడుగు స్థాయికి పడిపోయింది. ఎన్నికల బరిలో నిలిచే నాయకులు సిర్పూర్ అనే పవిత్రమైన పేరును తమ రాజకీయ అస్తిత్వానికి వాడుకుంటున్నారే తప్ప, నిజమైన అభివృద్ధిని మాత్రం పట్టించుకోవడం లేదు. వాస్తవానికి, అభివృద్ధి అంటే కేవలం కాగజ్ నగర్ మునిసిపాలిటీ పరిధిని దాటడం లేదు. ఇది సిర్పూర్ టి ప్రజలకు జరుగుతున్న ద్రోహం, ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం.

**కాగజ్ నగర్‌కే పరిమితమైన అభివృద్ధి – వెనుకబడిన సిర్పూర్ టి గ్రామాలు**

క్షేత్రస్థాయిలో పరిస్థితులు అత్యంత దయనీయంగా ఉన్నాయి. కాగజ్ నగర్ మునిసిపాలిటీకి నిధులు వరదలా వస్తున్నాయి, అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి. కానీ, నియోజకవర్గంలోని మిగిలిన గ్రామాలు మాత్రం కనీస సౌకర్యాలకు కూడా నోచుకోవడం లేదు. రహదారులు గుంతలమయంగా మారి ప్రయాణానికి పనికిరాకుండా పోయాయి.

ట తాగునీటి కోసం ప్రజలు కిలోమీటర్ల తరబడి నడవాల్సిన దుస్థితి. విద్యుత్ సరఫరా అరకొరగా ఉండటంతో చీకటిమయమైన జీవితాలు. ఇక వైద్య సదుపాయాల గురించి మాట్లాడకపోవడమే మంచిది. ఇవన్నీ చూస్తుంటే, సిర్పూర్ టి ప్రజలు తెలంగాణలో కాకుండా మరేదో మారుమూల ప్రాంతంలో జీవిస్తున్నారా అనే అనుమానం కలుగుతుంది.

**పేరు వాడుకోవడం – అభివృద్ధిని విస్మరించడం**

పేరును పదే పదే ఉచ్చరిస్తూ, అభివృద్ధిని మాత్రం విస్మరించడం సిగ్గుచేటు. ఎన్నికల సమయంలో అభివృద్ధి వాగ్దానాలతో ఊదరగొట్టే నాయకులు, గెలిచిన తరువాత సిర్పూర్ టి వైపు కన్నెత్తి చూడటానికి కూడా ఇష్టపడటం లేదు. కాగజ్ నగర్ మునిసిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూపిస్తూ, నియోజకవర్గం మొత్తం అభివృద్ధి చెందుతోందని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

కానీ, వాస్తవానికి ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు మాత్రం ఎప్పటికీ తీరడం లేదు. ఇది ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయడమే కాదు, ప్రజాస్వామ్యాన్ని కూడా అపహాస్యం చేయడమే.

**నిజమైన అభివృద్దే సిర్పూర్ టి ప్రజల ఆకాంక్ష**

ప్రజల దృష్టిలో నిజమైన అభివృద్ధి అంటే ఏమిటి? కేవలం కాంక్రీట్ రోడ్లు వేయడమా? లేక అందరికీ త్రాగునీరు, విద్యుత్, వైద్యం, విద్య వంటి కనీస అవసరాలు తీర్చడమా? సిర్పూర్ టి ప్రజలు అభివృద్ధి ఫలాలను అందుకోలేకపోతున్నారు. ఇప్పటికైన స్థానిక ఎంఎల్ఎ, జిల్లా ఉన్నతాధికారులు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించి రాష్ట్రంలో ప్రప్రథమమైన సిర్పూర్ టిని అభివృద్ధి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## అభివృద్ధిలో ధర్మపురిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వాలన్నారు. సంక్షేమ హాస్టళ్లకు అందించే బియ్యం నాణ్యతను పరిశీలించాలన్నారు.పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల ను త్వరగా పూర్తిచేయాలని పేర్కొన్నారు. అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని చెప్పారు. రోల్లవాగు ప్రాజెక్టు నిర్మాణానికి కావాల్సిన అటవీశాఖ అనుమతులు వచ్చేలా కృషిచేయాలని దీనికోసం తాను ఢిల్లీ వెళ్లి మాట్లాడుతానని తెలిపారు. విద్యార్థులకు టాయిలెట్స్, మరుగుదొడ్లు లేనిచోట నిర్మాణం జరిపి విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, యూరియా అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్తు పరంగా గ్రామాల్లో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారంలో ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి లేదా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. మళ్లీ నిర్వహించే సమావేశం నాటికి ఏ ఒక్క సమస్య పెండింగులో ఉండరాదని మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ఆదేశించారు. కలెక్టర్ సత్యప్రసాద్, ఆదనపు కలెక్టర్ బి ఎస్ లత, ఇరిగేషన్ సీఈ సుధాకర్ రెడ్డి, ఆర్డీఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## బడి బస్ భద్రమే...!

(మొదటిపేజీ తరువాయి)

వేగంతోనే నడపాలి, డ్రైవర్ కు ఎల్ ఎంవి బ్యాచ్, లేదా హెవీ లైసెన్స్ ఉండాలి. ప్రతి మూడు నెలలకు ఒకసారి మైద్య పరీక్షలు చేయించాలి. ప్రతి బస్సు కు రెండు వైపులా యాజమాన్యం ఫోన్ నెంబర్, డ్రైవర్ నెంబర్, బస్సు ముందు వైపు కుడి భాగం రూట్ నెంబర్ ఉండాలి. బస్ డ్రైవర్ , అటెండర్ యూనిఫామ్ దరించి ఉండాలి, కొన్ని పాఠశాలలు ఆటోలు, టాటా మ్యాజిక్ వాహనాలను ఉపయోగిస్తూ పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా రవాణా శాఖ అధికారులు పాఠశాల బస్ లు ముమ్మరంగా తనిఖీలు చేపట్టి. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా భద్రత ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**బడి బస్‌ల భద్రత పై ప్రత్యేక దృష్టి ...**
**ఎంవిఐ శ్రీనివాస్**

పాఠశాలలకు వినియోగించే బస్‌లు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కోరుట్ల నియోజకవర్గం పరిధిలో మొత్తం 150 పాఠశాలల బస్‌లు ఉన్నాయి, ఇప్పటివరకు అన్ని పాఠశాలల బస్‌లు ఫిట్ నెస్ ధ్రువీకరణ పత్రాలు పోందారని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎమ్. శ్రీనివాస్ తెలిపారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ (ఎఇ) లక్ష్మీ రాజం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనకాపూర్ లోని 33/11కెవి విద్యుత్ ఉపకేంద్రంలో చేపట్టే నెలవారీ మరమ్మతుల పనులలో భాగంగా ఈ అంతరాయం ఉంటుందని ఆయన వివరించారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు బ్రాహ్మణవాడ, రావులవాడ, కంచుకోట, ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ ఏరియా, సందీప్ నగర్, నూర్ నగర్, జంక్ పూర్ రామాలయం ఏరియా, కెబి చౌక్, ఉస్మానియా మసీదు, దశ్నపూర్, హడ్కో కాలనీ, రెహ్మత్ నగర్, జూబ్లీ మార్కెట్ మెయిన్ రోడ్, ఎన్‌సిఒస్ కాలనీ, ఓల్డ్ రాజంపేట్, కొత్త రాజంపేట్, గుండి రోడ్, తారక రామా నగర్, ఎక్స్‌ప్రెస్ జిన్నింగ్ లైన్, కలెక్టర్ ఆఫీస్ ఫీడర్ లలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## నేడు వయోధికుల వేధింపుల నివారణ దినోత్సవం

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్:** ప్రతి సంవత్సరం జూన్ 15న ప్రపంచ వయోధికుల వేధింపుల నివారణ దినోత్సవంగా జరుపుకొని ప్రజల్లో అవగాహన కల్పించాలని ఐక్యరాజ్యసమితి 2011 డిసెంబర్ సమావేశంలో నిర్ణయించినట్లు రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ తెలిపారు. వయోధికుల పోషణ, రక్షణ చట్టం 2007, 2011 ప్రకారం.. ప్రతి జిల్లా, మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీలలో కూడా ప్రభుత్వం తరపున అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలని వయోధికులు కోరుకుంటున్నారని ఆయన అన్నారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రజాపక్షం/భీమ్‌గల్:యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలంటు ఎస్ఐ మహేష్ అన్నారు.శనివారం నాడు మండల కేంద్రంలో గంజాయి,మాధక ద్రవ్యాలు,కల్తికల్లు సేవించడం ద్వారా కలిగే దుష్పరినామాలపై ప్రజలకు వివరిం చారు.ఈ సందర్భంగా ఎస్ఐ మహేష మాట్లా డుతు వాటిని సేవించడం ద్వారా ఆరోగ్యంతో పాటు మానసికస్థితి,చదువుపై దృష్టిసారించకపో వడం,నేరాలకు పాల్పడం వంటివి జరుగుతుంటా యని వివరించారు.యువత వాటి బారిన పడి జీవి తాలను నాశనం చేసుకోవద్దన్నారు.ఎవరైన వీటిని సేవించిన అమ్మిన కేసులు నమోదు చేస్తామని తెలి పారు.ఈ కార్యక్రమంలో పోలీస సిబ్బంది,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడే నందిపేట్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం



ప్రజాపక్షం / నందిపేట్ : నందిపేట్ మండల కేంద్రంలో ఆదివారం శ్రీ శివ కనకదుర్గా కమిటి హన్మాన్‌గల్లి వద్ద ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహిం చనున్నారు. శ్రీ దత్త మల్టీ హాస్పిటల్ డాక్టర్ లక్ష్మా రెడ్డి నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు బిపి, షుగర్, ఆస్తమా, అజీర్ణం, ఎలర్జీ వ్యాధులకు చికిత్స చేస్తా రని దుర్గాదేవి కమిటి వారు వివరించారు.

## మామిడిపల్లి బిజెపి గ్రామశాఖ అధ్యక్షుడిగా భోజారెడ్డి



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : బిజెపి ఆర్మూర్ పట్టణ ఉపాధ్యక్షునిగా మామిడిపల్లి బీజేపీ గ్రామశాఖ అధ్యక్షునిగా భోజారెడ్డి (చిన్నారె డ్డి)ని నియమిస్తూ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి నియామక పత్రాన్ని ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు మందుల బాలకృష్ణ సమక్షంలో అందజేశారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ జిల్లా సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఆర్మూర్ పట్టణ ఉపాధ్యక్షునిగా నియమించామని పార్టీ కోసం పని చేసి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసు కెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా భోజారెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి అహర్నిశలు కష్టపడి పార్టీ బలో పేతం కోసం కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డికి పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డికి అధ్యక్షులు బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు ప్రారంభం

ప్రజాపక్షం/ఎడపల్లి: తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా మరో ముంద డుగు పడిందని ఏవో సిద్దిరామేశ్వర్ అన్నారు. ఈ నెల 16వ తేదిన సాయంత్రం 3గంటలకు, రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని జిల్లాలోని మొత్తం 46 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ పరిక రాలను లాంఛనంగా ప్రారంభించనున్నారని ఈ కార్య క్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదే శఖూల మేరకు నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి రైతు వేదికతో పాటు జాన్కంపేట్ రైతు వేదికలలో పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, రైతులు హాజరు కావాలని ఎడపల్లి ఏవో సిద్ది రామేశ్వర్ విజ్ఞప్తి చేశారు. అలాగే రైతులు తమ పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డులను వెంట తీసు కొచ్చి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. అంతేగాకుండా కొత్తగా పట్టా పాస్ బుక్ పొందిన రైతు లకు రైతు భరోసా అప్లికేషన్లు కూడా అందించబడతా యని తెలిపారు. ఈ కార్యక్రమం రైతులందరికీ ఆధునిక సాంకేతిక సేవలను చేరువ చేయడంలో, అలాగే ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.

## రైతులకు యూరియా, డిఎపిల కొనుగోలులో కొత్త సమస్యలు



ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా లోని రైతులు ప్రస్తుతం యూరియా, డీఏపీ ల కొనుగోలులో కొత్త సమస్యలను ఎదు ర్కొంటున్నారు. అవసరం లేకపోయినా, సొసైటీలు యూరియాతో పాటు బలవం తంగా గుళికల మందు(గ్రాన్యూల్స్) డీఏ పీతో నానో డీఏపీ కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుళికల మందు కొంటేనే యూరియా, నానో డీఏపీ కొంటేనే డీఏపీ ఇస్తామని సొసైటీల సిబ్బంది షర తులు విధిస్తున్నారని రైతులు వాపోతు న్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండ లంలోని పలు సొసైటీల్లో ఈ తంతు కొనసా గుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఈ అదనపు భారం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంటలకు అవసరం లేని మందులను కూడా బలవం తంగా కొనుగోలు చేయాల్సి వస్తుందని, దీని వల్ల ఆర్థి కంగా నష్టపోతున్నామని పలువురు రైతులు తెలిపారు. మా పొలాలకు గుళికల మందు అవసరం లేదు. కానీ యూరియా కావాలంటే అది కూడా కొనాల్సిందే అంటున్నారని, అంతేగాకుండా ఇది తమపై అనవసరమైన భారమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై బిజెపి నాయకులు ఎంపీ అర వింద్, ప్రకాష్ రెడ్డి, మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వారు జిల్లా కో అపరేటీవ్ ఆఫీసర్‌తో మాట్లాడారు. బలవంతంగా గుళికల మందు కొనుగోలు చేయాలని చెప్పే సొసైటీలపై చర్యలు తీసుకుంటామని డీసీఓ హామీనిచ్చారు. ఈ సంద ర్భంగా ఎడపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కొలా ఇంద్రకరణ్ మాట్లాడుతూ.. రైతులు తమ తమ సొసైటీలలో అవసరం లేని గుళికల మందును తీసుకోవాలని చెబితే, రైతుల తరఫున ఆందో ళన చేయడానికి బిజెపి పార్టీ వారికి అండగా ఉంటుం దని ప్రకటించారు. ఈ వ్యవహారంపై వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి సారించి, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

## మానవత్వం చాటుకున్న ఆదివాసీ నాయకపోడ్ కులస్తులు



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : ఆదివాసి నాయ కపోడ్ కులస్తులు మానవత్వం చాటుకున్నారు. అనాథ బాలికకు రూ. 90000 ఆర్థిక సాయం అందజేశారు. నందిపేట్ మండలంలోని బజార్‌కొత్తూర్‌కు చెందిన 17 ఏళ్ల అనాథ బాలిక భవానికి ఆదివాసి నాయకపోడ్ కుల స్తులు పెద్దమనసు చేసుకుని రూ. 90000 వేలు ఆర్థిక సాయంగా అందించారు. గంట లక్ష్మణ్‌లక్ష్మీ దంపతు లకు చెందిన భవాని గత ఒక సంవత్సరం వ్యవధిలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మారింది. ప్రస్తుతం ఆమె నాయనమ్మ వద్ద నివసిస్తోంది. భవాని పరిస్థితిపై తెలుసుకున్న జిల్లాలోని ఆదివాసి నాయక పోడ్ కులస్తులు తమ వాట్సప్ గ్రూప్‌ల ద్వారా ముఖ్యంగా 'నేను సైతం నాయకపోడ్ చేయూతకై' గ్రూప్ ద్వారా సమాచారం పంచుకున్నారు. తక్షణమే స్పందించిన కులస్తులు పోన్‌పే, గూగుల్‌పే ద్వారా 39 వేలు, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, అలాగే నాయకపోడ్ జిల్లా గౌరవ అధ్యక్షులు, విజయలక్ష్మీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బండారి భోజన్న వ్యక్తిగ తంగా 50 వేలు మొత్తం 90 వేలు, రూ. 75 వేలు భవాని పేరు మీద బ్యాంకులో డిపాజిట్ చేశారు. మిగి లిన రూ. 14000 లు నిత్యావసర ఖర్చుల నిమిత్తం ఆమెకు అందజేశారు. రాంచందర్, గంగాధర్, నవీన్, వనిత, శ్రీనివాస్, గౌతం, నరేష్ కులస్తులు పాల్గొన్నారు. ఈ సాయం భవాని భవిష్యత్తుకు భరోసా కల్పించిందని కులపెద్దలు అభిప్రాయపడ్డారు.

## స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకున్న బాల్య మిత్రులు



ప్రజాపక్షం/ఎడపల్లి: చిన్ననాటి స్నేహానికి, ఆపదలో ఆదుకోవాలనే తత్వాన్ని చాటుతూ ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలోని మిత్రులు తమ మానవత్వాన్ని ప్రదర్శించారు. 199899 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు, తమ సహ విద్యార్థి గద్ద సంజీవ్ ఆకస్మిక మృతితో దిగ్భ్రాంతికి లోనయ్యారు. గుండెపోటుతో ఇటీ వల మరణించిన సంజీవ్ కుటుంబానికి అండగా నిల వాలని నిర్ణయించుకున్న స్నేహితులు ఆర్థిక సహ యాన్ని అందించారు. సంజీవ్ తమతో ఎంతో కలివి డిగా ఉండేవాడని, అతని అకాల మరణం తమందరినీ ఎంతగానో బాధించిందని స్నేహితులు తెలిపారు. ఈ దుర్ఘటన సంజీవ్ కుటుంబానికి కూడా తీరని శోకాన్ని మిగిల్చిందని వారు అభిప్రాయపడ్డారు. శనివారం జాన్కంపేట్ గ్రామంలోని సంజీవ్ స్వగృహంలో అతని కుటుంబ సభ్యులకు సుమారు రూ. 5వేల విలువైన నిత్యావసర సరుకులతో పాటు రూ. 20,500 నగదును సంజీవ్ భార్యకు అందచేసి తమ దాతృత్వాన్ని చాటుకు న్నారు. ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన స్నేహితులందరికీ కుటుంబ సభ్యులు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో మృతుని స్నేహితులు శ్రావణ్ కుమార్, మురళి, శ్రీనివాస్, భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు నిలవాలి : ఎమ్మెల్యే భూపతిరెడ్డి



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : ఆపదలో ఉన్న వారికి రక్తదా నం చేసి ప్రాణదాతలుగా నిలవాలని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూప తిరెడ్డి సూచించారు. రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంతర్జాతీయ రక్తదాన దినోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహిం చారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై రక్తదాన శిబి రాన్ని ప్రారంభించారు. రూరల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తూంపల్లి మహేందర్, ఉమ్మాజీ నరేష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబి రానికి అనూహ్య స్పందన ఏర్పడింది. ఈ రక్తదాన శిబిరాన్ని ఉద్దే శించి ఎమ్మెల్యే మాట్లాడారు. రక్తదానం చేయడం ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిండు ప్రాణాలను రక్షించడమేనని ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని రూరల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తూంపల్లి మహేందర్, నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమ న్నారు. కార్యక్రమంలో ఆకాశ్‌రెడ్డి, వినోద్, ప్రశాంత్, వంశీ, వెంక టేష్ దివాకర్ పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం/భీమ్‌గల్:వివిధ వ్యాధుల బారీన పడి చికిత్స పోందిన బాధితులకు బాల్కొండ నియోజకవర్గ బాధ్యులు ముత్యాల సునీల్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన 20 సిఎం ఆర్ఎఫ్ చెక్కులను శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్య క్షుడు జెజె నర్సయ్య అబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతు పేదలకు కార్పోరేట్ వైద్యం అందేలా కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకుంటుందని ఇందులో బాగంగానే వివిధ కారనాలతో ఆసుపత్రిలో చికిత్స పోందిన వారికి చెక్కులను అందించడం జరిగిందన్నారు.ముత్యాల సునీల్‌రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ అధ్యక్షుడు పర్స అనంత్‌రావ్,కాంగ్రెస్ నాయకులు నీలం రవి,సతీష్,మహేష్,అంజూమ్,కిరణ్,ఈశ్రమ్,సాయి తదితరులు పాల్గొన్నారు

## ఎంపి అరవింద్‌ను కలిసిన ఆలూరు మండల బిజెపి నేతలు



ప్రజాపక్షం / ఆర్మూర్ : ఆలూరు మండలానికి చెందిన బిజెపి నా యకులు శనివారం నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. స్టేట్ కౌన్సిల్ మెంబర్ గిరీష్ నాయ కత్వంలో నూతన మండల బిజెపి నాయకులు డాక్టర్ అరుణ్, హరీ ష్, మల్లయ్య, సురేష్ గౌడ్ తదితరులు ఎంపి అరవింద్‌తోపాటు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా నేతలను శాలువాలతో సత్క రించి, మద్దతు ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలూరు మండలంలోని బిజెపి బలోపేతానికి అందరు కలిసి పనిచేయాలని ఎంపి అరవింద్ పిలుపునిచ్చారు.

## అఫ్లియేషన్ లేని ప్రైవేట్ కళాశాలల్లో విద్యార్థులు చేరవద్దు

### జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : జిల్లాలో ప్రైవేట్ జూనియర్ కళాశాలకు అఫ్లియేషన్ గుర్తింపు ఉందా లేదా అని స్పష్టంగా తెలు సుకుని మాత్రమే విద్యార్థులను చేర్పించాలని జిల్లా ఇంటర్ విద్యా ధికారి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు మోస పోకుండా కళాశాలకు గుర్తింపు ఉందా లేదా అని తెలుసుకుని మాత్రమే అడ్మిషన్ తీసుకోవాలని స్పష్టం చేశారు. అఫ్లియేషన్ లేని జూనియర్ కళాశాలలో చేరిన తర్వాత ఇంటర్మీడియట్ బోర్డుకు ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు.



## పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన బిజెపి నాయకులు


**ప్రజాపక్షం / బాన్సువాద:** బాన్సువాడ మండలంలోని పులిగుండు తండా ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా 11 సంవత్సరాలు పూర్తిచేసిన సందర్భంగా బిజెపి రూరల్ మండల అధ్యక్షుడు మజ్జిగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సాయిబాబా, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మోహన్, ఈషా నాయక్, సురేష్, దత్తు, రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** మహ్మద్‌నగర్ మండలకేంద్రంలోని గత వారం రోజులుగా బుడగజంగం కాలనీలో తాగునీరు సమస్య ఉందని కాలనీవాసులు శనివారం ప్రధాన రహదారిపై బైఠాయించి తమ నిరసన తెలిపారు. ఖాళీబిందెలతో బైఠాయించారు. తమ కాలనీలో తాగునీటి సమస్య ఉందని అధికారులకు విన్నవించినా వారు పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. మహిళల బైఠాయింపుతో రోడ్డుపై వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఎస్సై శివకుమార్ ఘటనా స్థలానికి ఇచేరుకుని మహిళలను సముదాయించి వారిని తిరిగి పంపించారు. పంచాయతీ అధికారులతో మాట్లాడి తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

## మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని మంగులూరు గేటు సమీపంలో సంగారెడ్డి నాందేడ్ అకోలాజాతీయ రహదారిపై మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ ఏర్పడింది. దీంతో తాగునీరు వృధాగా ప్రవహిస్తుంది. సింగూరు నుండి జుక్కల్ వెళ్ళే పైపుకు లీకేజీ ఏర్పడడంతో నీరు వృధాగా పోతుందని స్థానికులు సంబంధిత శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో వారు వెంటనే అక్కడకు చేరుకుని నీటి విడుదలను తగ్గించారు.

## స్వర్శ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ : మారుమూల గ్రామాల నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా సిర్పూర్ పేపర్ మిల్లు స్వర్శ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని సిర్పూర్ పేపర్ మిల్లు జనరల్ మేనేజర్ ఎంఎస్ గిరి అన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌గర్ మండలంలోని భట్టుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల సీబాపు కాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి వైద్యులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మిల్లు జీఎం మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో అనేక మంది వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని వారికి తమ వంతుగా చేయూతనందించేందుకు ఎస్‌పియం స్వర్శ స్వచ్ఛంద సంస్థ వైద్య ఉచితంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన మందులను అందజేస్తుందని అన్నారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ పేపర్ మిల్లు రా మెటీరియల్ డిజిఎం నార్కడే, సిఎస్ఆర్ మేనేజర్ రేవతి, సుశీల, ఎస్‌పియం వైద్య సిబ్బంది సిస్టర్ శ్రీనిజ, రేఖ, తస్నీరు విజయ్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం. మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## సహాయ ఉపకరణాల కోసం దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్



ప్రజాపక్షం / నస్పూర్ : అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా మహిళాశిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి రౌఫ్‌ఖాన్ తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ, తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ద్వారా జిల్లాలోని ప్రతి దివ్యాంగుడికి సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాకు 45 రెట్రోఫిట్మెంట్ స్కూటీలు, 14 బ్యాటరీ వీల్ చైర్స్, 18 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు, 1 బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 5 హైబ్రిడ్ వీల్ చైర్లు, 14 ల్యాప్ టాప్స్ (డిగ్రీ విద్యార్థులకు), 7 ల్యాప్టాప్స్ (ఉన్నత సాంకేతిక విద్య), 22 ట్యాబ్స్, 25జి స్మార్ట్ ఫోన్, 11 చేతి కర్రలు, 3 వీల్ చైర్లు, 1 చెవిటి మిషన్, 6 ట్రై సైకిళ్లు, 6 వీల్ చైర్స్, 23 క్రచెస్, 2 చెవిటి మిషన్లు, 23 వాకింగ్ స్టిక్స్, 11 స్మార్ట్ కేన్స్, 11 ఎంసిఆర్. చెప్పల్ మంజూరయ్యాయని తెలిపారు. అర్హత కలిగిన వికలాంగులు ఆన్లైన్లో https://tgobmms.cgg gov.in లో ఈ నెల 18వ తేదీలోగా పూర్తి వివరాలతో జాగ్రత్తగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు హెల్ప్ లైన్ నం. 155326 లో సంప్రదించాలని, అర్హత గల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఆర్‌కె7 గనిలో కేరళ విద్యుత్ అధికారుల బృందం పర్యటన



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్‌కె 7 గనిని కేరళ విద్యుత్ అధికారుల బృందం శనివారం సందర్శించింది. ఈ సందర్భంగా కేరళ విద్యుత్ చీఫ్ ఇంజనీర్ రాజన్, వారి అధికారుల బృందానికి ఆర్‌కె 7 గ్రూప్ ఏజెంట్ రాజేందర్, గని మేనేజర్ తిరుపతి స్వాగతం పలికారు. అనంతరం కేరళ విద్యుత్ అధికారుల బృందం గని లోపలికి దిగి అక్కడి వాతావరణ పరిస్థితులు, ఉద్యోగులు బొగ్గు తీసే విధానాలను పరిశీలించారు. గనిలో ఉద్యోగుల రక్షణకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, వారి కోసం అనేక రక్షణ సూత్రాలను పాటిస్తూ ఉత్పత్తి సాధిస్తామని గని అధికారులు తెలిపారు. ఎస్‌డిఎల్ (సైడ్ డిచార్జ్ లోడ్) యంత్రాల ద్వారా బొగ్గు ఉత్పత్తిని, యంత్రాల పని విధానాల గురించి కేరళ విద్యుత్ అధికారుల బృందానికి గని అధికారులు వివరించారు. అనంతరం ఏజెంట్ కార్యాలయంలో బొగ్గు ఉత్పత్తి, పనితీరు, ఉద్యోగుల రక్షణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గని గ్రూప్ ఏజెంట్ రాజేందర్, మేనేజర్ తిరుపతి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఇంజనీర్ రాజా రవి చరణ్, రక్షణ అధికారి సంతోష్ రావు, కేరళ విద్యుత్ బోర్డు అధికారులు వి. లత, కె. అనిత పాల్గొన్నారు.

## అవినీతి రహిత పాలనకు జర్నలిస్టులు కృషి చేయాలి

### ఎంఎల్ఎ హరీష్ బాబు




**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** సమాజంలో అవినీతి రహిత పాలన కోసం జర్నలిస్టులు కృషి చేయాలని సిర్పూర్ ఎంఎల్‌ఏ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. శనివారం పట్టణంలోని పటేల్ గార్డెన్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) ద్వితీయ మహాసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఎల్‌ఏ హరీష్ బాబు మాట్లాడుతూ.. వెనుకబడిన కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అవినీతి పాలన విచ్చలవిడిగా కొనసాగుతోందని, దీని నిర్మూలనకు జర్నలిస్టులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. జిల్లా స్థాయి అధికారుల నుండి మొదలుకొని మండల, గ్రామ స్థాయి అధికారుల వరకు కూడా అవినీతి కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎల్ఎల సైతం కమిషన్లు అడిగే అధికారులు ఈ జిల్లాలో ఉన్నారంటే అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రులు కూడా తమ నియోజకవర్గాలకే మంత్రులమనే ధోరణిలో ఉంటూ, ఇతర నియోజక వర్గాల అభివృద్ధిని విస్మరిస్తున్నారని, దీనిని బహిర్గతం చేసి ప్రజలను చైతన్యవంతులు చేయాల్సిన బాధ్యత మీడియాపై ఉందని నొక్కి చెప్పారు. జిల్లాలో నేరాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని, దీనికి ప్రధాన కారణం మద్యం అని అన్నారు. జర్నలిస్టులకు ఇచ్చే రాయితీలను కేంద్ర ప్రభుత్వం కరోనా కాలం నుండి నిలిపివేసిందని, వాటిని తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. వందల కోట్ల అప్పులను బడా వ్యాపారవేత్తలకు మాఫీ చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల దగ్గరికి వచ్చేసరికి మాత్రం నిధులను కేటాయించకుండా వారిని అధోగతి పాలు చేస్తోందని ఆయన విమర్శించారు. రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జి. మహేష్, పి. రాజశేఖర్, టి. సురేందర్ రావు, నీలి సతీష్ తో పాటు జిల్లాలోని పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి అని నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ అన్నారు. ఆయన శనివారం సాయంత్రం నాందేడ్ సంగారెడ్డి అకోలా రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా పెండింగ్ చలాన్ల వసూల్‌తో పాటు సీటు బెల్టు ధరించని వారికి జరిమానా విదించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానా తప్పదని హెచ్చరించారు. నిర్ణీత వేగంతో ప్రయాణించి క్షేమంగా గమ్యం చేరాలని సూచించారు. ఎస్సైతో పాటు ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశుభ్రతతో అంటువ్యాధులు దూరం

### తిర్యాణి వైద్యాధికారి పల్లవి

**ప్రజాపక్షం / తిర్యాణి :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అంటువ్యాధులను నివారించవచ్చని తిర్యాణి వైద్యాధికారి పల్లవి తెలిపారు. శనివారం తిర్యాణిలో నిర్వహించిన అంటువ్యాధులపై అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభమైనందున ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో నీరు నిలవకుండా చూసుకోవాలని, దోమల వృద్ధికి అవకాశం ఇవ్వకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు. చిన్నపాటి అనారోగ్యానికి గురైనా వెంటనే ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని అన్ని విద్యార్థి వసతి గృహాలలో శనివారం నుండి కాలానుగుణంగా దోమల ద్వారా వచ్చే వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలలో భాగంగా మలేరియా నిర్మూలనకు దోమల నివారణ మందును పిచికారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి నైతం శ్రీనివాస్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ (పర్సనల్)గా పనిచేసి, ఆర్‌జి 2 ఏరియాకు బదిలీపై వెళ్తున్న పి. అరవింద రావును జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ, అరవింద రావు గత ఐదు సంవత్సరాలుగా శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేసి తనదైన ముద్ర వేశారని కొనియాడారు. ఆర్‌జి 2 ఏరియాలో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని మనస్ఫూర్తిగా కోరారు. అలాగే, ఆర్‌జి 2 ఏరియా నుండి శ్రీరాంపూర్ ఏరియాకు బదిలీపై వచ్చిన డిప్యూటీ జనరల్ మేనేజర్ (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్ బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ టు జీఎం ఎన్. సత్యనారాయణ, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, ఎజిఎం ఫైనాన్స్ బీభత్స, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏవి. రెడ్డి, రాజన్న, ఆనంద్ కుమార్, అజయ్ కుమార్, నర్సింగరావు, వరలక్ష్మి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మహాదానం




**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని కాగజ్‌నగర్ పట్టణంలో జీవన్‌దారా బ్లడ్ సెంటర్ కోఆర్డినేటర్ పూల రఘు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అన్ని దానాల కన్నా రక్తదానం మహాదానం అని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, మనం ఇచ్చే రక్తం మరణ ప్రమాదంలో ఉన్న వ్యక్తికి జీవం పోస్తుందని అన్నారు. రక్తం విలువ తెలిసిన ప్రతి ఒక్కరూ తప్పకుండా రక్తదానం చేయాలని వారు పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన వారందరికీ ఈ సందర్భంగా సర్టిఫికెట్ ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు ఈర్ల సునీల్ కుమార్, సురవర్ధన్, గోరంట్ల సంతోష్, శ్రీకాంత్, వేల్పుల ప్రదీప్, చింద్రాం లక్ష్మణ్, రాధాకృష్ణ, కళావేనా శేఖర్, ఎస్. వెంకటి, జీవన్‌దారా బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్లు కిరణ్, భాగ్య, సిరి తదితరులు పాల్గొన్నారు.

## బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య హెచ్చరించారు. జిల్లా మహిళా సంక్షేమ బాలల పరిరక్షణ విభాగం ఆద్వర్యంలో పోతిరెడ్డి పల్లి జడ్పీ పాఠశాలలో అంతర్జాతీయ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవాన్ని కార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. పిల్లలు బడిలో ఉండాలన్నారు. ఎక్కడైన బాల కార్మికులు కనిపిస్తే 108 8,1 00నంబర్లకు ఫోన్ చేయాలని పేర్కొన్నారు. స్నోప్ ఆర్గనైజేషన్ ఆద్వర్యంలో రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఉప కార్యనిర్వహణాధికారి రవీందర్‌రెడ్డి, డిసిపిఒ రత్నం, మండల విద్యాధికారి విద్యాసాగర్, సహాయ కార్యశాఖాధికారి, చైల్డ్ లైన్ సమన్వయ కర్త యాదగిరి పాల్గొన్నారు.

## అనాథకు గౌరవ పూర్వక అంత్యక్రియలు

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: మరో ఎం.డి.ఆర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో గౌరవ పూర్వకంగా అంత్యక్రియలు నిర్వహించారు. అమీన్పూర్ మండలం బీరం గూడ లోని ఎంపిసిఎస్ స్కూల్ సమీపంలోని టిఫిన్ సెంటర్ వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆకస్మాతుగా కింద పడిపోయారు. అక్కడ ఉన్న స్థానికులు వెంటనే స్పందించి ఆయన సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికి మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. పోలీసుల అన్ని మార్గాల ద్వారా ఆ వ్యక్తి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించినా అతని ఆచూకి లభించలేదు. కుటుంబ సభ్యులు లేకపోవడంతో చివరి సారి గౌరవంగా వీడ్కోలు చెప్పే భాధ్యతను ఎండిఆర్ ఫౌండేషన్ తన భుజాలపై వేసుకుంది. మానవత్వం ,శాస్వతం ఎండిఆర్ ఫౌండేషన్ సేవా భాధ్యత ప్రశంసనీయం అనాథకు అంత్యక్రియలు చేయడం సేవా భాధ్యత.

## ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన నీలం మధు ముదిరాజ్

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:కాంగ్రెస్ పార్టీతో సామాజిక న్యాయం మంత్రి వర్గ విస్తరణ ,టిపిసిసికమిటీలలో అన్ని వర్గాలకు పెద్దపీట అని తెలంగాణ సమాజమంతా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రుణపడి ఉంటుందని బిసిలలో అత్యధికంగా ఉన్న ముదిరాజ్ సమాజానికి మంత్రి పదవి ఇవ్వడం ఇందుకు నిదర్శనమని, నీలం మధు ముదిరాజ్ తెలిపారు. ఆయన ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని నివాసంలో కలిసి పుష్పగుచ్చమిచ్చి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తామని రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వర్గ విస్తరణతో పాటు టిపిసిసి కమిటీలో అందరికి సమ ప్రాధాన్యత కల్పించారని కొనియాడారు. రెండో విడతలో ఇచ్చిన మూడు మంత్రి పదవులు ఒకటి బీసీలలో అత్యధికులైన ముదిరాజ్ సామాజిక వర్గంతో పాటు రెండు దళితులకు కేటాయించడాన్ని ఆయన స్వాగతించారు .

## ధర్మం, సమాజం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలి

### భాగ్యనగర్ క్షేత్ర సంఘటన కార్యదర్శి గుమ్మల సత్యం



ప్రజాపక్షం/పాపన్నపేట:హిందూ ధర్మం కోసం హిందూ సమాజం కోసం ప్రతి ఒక్క హిందువు పనిచేయాలని భాగ్యనగర్ క్షేత్ర సంఘటన కార్యదర్శి గుమ్మల సత్యం అన్నారు. శనివారం మండల పరిధిలోని ఏడుపాయల్లో విశ్వహిందూ పరిషత్ ,బజరంగ్దళ్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. అనంతరం కార్యకర్తలకు నూతన బాధ్యతలు అప్పగించారు. పాపన్నపేట మండల ప్రఖండ బజరంగ్దళ్ ప్రముఖ్ ఈడునూరి మల్లేశం మెదక్ జిల్లా బజరంగ్దళ్ విద్యార్థి ప్రముఖ్ బోలకృష్ణ నూతన బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మెదక్ జిల్లా అధ్యక్షుడు పబ్బ సత్యనారాయణ, విశ్వహిందూ పరిషత్ మెదక్ సంఘటన కార్యదర్శి పుట్టి మల్లేశం, జిల్లా కార్యదర్శి నీల శ్యామ్, బజరంగ్ దళ్ నాగరాజు, విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## సిద్దిపేట డిపో నుండి స్పెషల్ దైవదర్శన టూర్ ప్యాకేజీలు..

### డిపో మేనేజర్ టి రఘు



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ సిద్దిపేట డిపో నుండి సరి కొత్త టూర్ ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకొచ్చిందని,సిద్దిపేట పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు,ప్రయాణికులు మరియు భక్తులు సద్వినియోగం చేసుకోవాలని సిద్దిపేట డిపో మేనేజర్ టి రఘు సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట ప్రాంత ప్రజలను దృష్టిలో పెట్టుకొని మూడు రకాల టూర్ ప్యాకేజీలను రూపొందించామని అన్నారు. మొదటి ప్యాకేజీ కొమరవెల్లి,యాదగిరిగుట్ట,స్వర్ణగిరి,వర్గల్, నాచారం దేవాలయాల దర్శనం ఒకే రోజులో ఉంటుందని ఎక్స్‌ప్రెస్‌లో పెద్దలకు 540/,పిల్లలకు 290/ రూపాయలు మాత్రమేనని అన్నారు. రెండవ ప్యాకేజీలో నాంపల్లి గుట్ట,వేములవాడ,కొంగట్టు,ధర్మపురి దేవాలయాల దర్శనం ఇక రోజు ఎక్స్‌ప్రెస్‌లో పెద్దలకు 570/,పిల్లలకు 300/ రూపాయలని, మూడవ ప్యాకేజీలో భద్రాచలం,లక్నవరం,రామప్ప,వరంగల్ దేవాలయాల దర్శనం ఎక్స్‌ప్రెస్‌లో రెండు రోజులుంటుదని పెద్దలకు 1180/,పిల్లలకు 600/ రూపాయలు మాత్రమేనని ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. టూర్లకు వెళ్లదలిచిన భక్తులు ముందుగా డబ్బులు చెల్లంచాలని, ఉదయం 6గంటలకు బయలుదేరి రాత్రి 10గంటల వరకు చేరుకుంటారన్నారు. భక్తులు 30మంది ఉన్నచో వారి కాలనీ లేదా ఊరుకే బస్సు రావడం జరుగుతుందని,భక్తులు సదవకాశాన్ని వినియోగించుకొని దేవాయల దర్శనం పూర్తి చేసుకొని సకల సుఖాలు పొందాలని తెలిపారు. ప్రజలు మరిన్ని వివరాలకు డిపో మేనేజర్ ఫోన్ నంబర్ 9959226271, అసిస్టెంట్ మేనేజర్ ఫోన్ నంబర్ 8639207675, బస్ స్టేషన్ మేనేజర్ ఫోన్ నంబర్ 8340951329లలో సంప్రదించగలరు.

## పకడ్బందీగా 'రైతునేస్తం' కార్యక్రమానికి ఏర్పాట్లు

### పండుగ వాతావరణంలో నిర్వహణ
### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :మెదక్ జిల్లా 16వ తేదీ సోమవారం హవేలీ ఘన్పూర్ మండలం రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. వీడియో కాన్ఫరెన్స్ సిస్టం రైతులకు సీటింగ్ కెపాసిటీ సంబంధిత ఏర్పాట్లు వివరాలను వ్యవసాయ శాఖ అధికారి వినయ్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడతారని, ఆ ప్రసారాన్ని అన్ని రైతునేస్తం కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారని తెలిపారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి, అధిక సంఖ్యలో రైతులు హాజరయ్యేలా చూసి, కార్యక్రమాన్ని సమూచితంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినయ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 17న మెదక్ లో బిసిల రౌండ్ టేబుల్ సమావేశం



ప్రజాపక్షం/గజ్వేల్:మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో బిసిలు సంఘటిత ఉద్యమాలకు సిద్ధమవుతుండగా, ఈనెల 17వ తేదీన యునైటెడ్ పూలే ఫ్రంట్, తెలంగాణ జాగృతి నేతృత్వంలో మెదక్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకులు బిసిలను ఓటు బ్యాంకు కూగా వాడుకుంటూ లబ్ది పొందుతుండగా, జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న బిసిల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన కామారెడ్డి బిసి డిక్లరేషన్ హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ ను స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిసిల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన సర్వాయి పాపన్న, పండుగ సాయన్న, కొరవి కృష్ణస్వామి స్ఫూర్తితో ముందుకెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధికి అట్టడుగున నిలిచిన వర్గాల తెగింపుకు సిద్ధమవుతుండగా, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బిసిలకు 37 శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింప చేసినట్లు గుర్తు చేశారు. అయితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు అన్ని రకాల న్యాయం జరుగుతుందని భావించగా, మళ్లీ అన్యాయం, అణచివేత పునరావృతం అవుతుండడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను సహించబోమని, పాలకులు బిసిలను మభ్యపెట్టడం కాకుండా హామీల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత హాజరు కానుండగా, పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున తరలిరావాలని వివరించారు. ఈ సమావేశంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ నేతలు విజయేంద్ర సాగర్, గోపు సదానంద్, కుమార స్వామి, నరసింహ, వంశరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల కేంద్రానికి చెందిన కాజా భాను 42 రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి స్థానిక నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి 5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు, నాగరాజు యూత్ మండల అధ్యక్షుడు మావురం రాజు మండల ఉపాధ్యక్షుడు ఎల్.రాములు, మాజీ వార్డ్ మెంబర్ తిరుమల గౌడ్, టిఆర్ఎస్ నాయకులు మల్లేశం, మోహన్ రెడ్డి, ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలల్లో ప్రవేశానికి ఎంపిక పోటీలు

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: ప్రభుత్వ పరిధిలోని క్రీడా పాఠశాలల్లో ప్రవేశానికి నేటితో ఆన్‌లైన్ ధరఖాస్తులు చేసేందుకు గడువు ముగుస్తుందని మండల విద్యాధికారి మాధవరెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2025 26 విద్యా సంవత్సరంలో 4వ, తరగతి ప్రవేశానికి మండల స్థాయి ఎంపిక పోటీలు ఈ నెల 18న స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని హకీంపేట, కరీంనగర్ , ఆదిలాబాద్ జిల్లాలోని పాఠశాలల్లో 40 సీట్లు చొప్పున అందుబాటులో ఉన్నాయని, విటికోసం 8,9 సంవత్సరాల మధ్య వయస్సున్న బాల, బాలికలు ఫిజికల్ పరీక్షలకు హాజరుకావాలని తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు ఆపై స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొనే అర్హత సాధిస్తారని అన్నారు. ఈ నేల 15 లోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకున్న వారు మాత్రమే మండల స్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొనాలని సూచించారు.

## రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: జగదేవ్‌పూర్, మునిగడప రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ పరికరాలను ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయాధికారి వసంతరావు శనివారం పేర్కొన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ విదానాన్ని సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం 4 గంటలకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియం నుండి వర్చువల్‌గా ప్రారంభిస్తారని తెలిపారు.

## రాజీమార్గమే రాజమార్గం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.నీలిమ



ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:రాజీమర్గమే రాజమార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జి. నీలిమ పేర్కొన్నారు. శనివారం జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి నీలిమ మాట్లాడుతూ, లోక్ అదాలత్ సేవలను కక్షిదారులు వినియోగించుకోవాలన్నారు. క్షణికావేశంలో చిన్నపాటి విషయాలకు పోలీస్ స్టేషన్లకు వెళ్లి కేసులు పెట్టి అమూల్యమైన సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఆర్ఎం. సుభవల్లి, సీనియర్ సివిల్ జడ్జ్ రుబీనా ఫాతిమా, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ సిరి సౌజన్య, మొబైల్ కోర్ట్ మెజిస్ట్రేట్ సాయి ప్రభాకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాములు, న్యాయ వాదులు పోచయ్య, బాలయ్య, జీవన్, ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.